RNI: TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 బుధవారం10 జులై2024 పేజీలు : 6

Digital Edition

## తోపులాట ఘటన వెనుక
# కుట్ర కోణం



మన సాక్షి గొంతుక డెస్క్::బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవంలో తోపులాట ఘటనపై మంత్రి కొండా సురేఖ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఈ తోపులాట ఘటన వెనుక కుట్ర కోణం ఉందని ఆమె అన్నారు. ఈ ఘటనపై పోలీస్ శాఖ దర్యాప్తు చేస్తోందని ఆమె అన్నారు. భవిష్యత్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని, నియంత్రణకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆమె ఆదేశించారు. ఇక ఈ తోపులాట ఘటనపై పోలీస్ శాఖ రేపటిలోగా (బుధవారం) నివేదిక సమర్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

# త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు




మన సాక్షి గొంతుక డెస్క్::

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్థానిక సంస్థలకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి స్పష్టంచేశారు. మంగళవారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో పర్యటించిన ఆయన ఓ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అసెంబ్లీ, లోక్సభ ఎన్నికలు పూర్తయ్యాయని, మిగిలినవి స్థానిక సంస్థల ఎన్నికలేనని అన్నారు. "హుజూరాబాద్ అసెంబ్లీ స్థానానికి నాడు జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్కు 3వేల ఓట్లే వస్తే భారాస నాయకులు.. రేవంత్రెడ్డి పని అయిపోయిందని సంబరపడ్డారు. ఇప్పుడు భారీగా ఓట్ల శాతం సాధించటంతో పాటు బూర్గుల రామకృష్ణారావు తర్వాత పాలమూరు బిడ్డ మరోసారి సీఎం అయ్యే అవకాశం వచ్చిందంటే అది కార్యకర్తల కృషి ఫలితమే. గతేడాది నుంచి కార్యకర్తలు కాంగ్రెస్ జెండాలను భుజాలపై మోసి అభ్యర్థుల విజయానికి తీవ్రంగా శ్రమించారు. ఇక స్థానిక సంస్థల్లో సర్పంచులుగా, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులుగా, ఎంపీపీలుగా, జడ్పీ ఛైర్మన్లుగా, పుర కౌన్సిలర్లుగా, ఛైర్మన్లుగా కార్యకర్తలను గెలిపించే బాధ్యత పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీ, ఇతర నాయకులు తీసుకుంటారు. ఇందుకు నేను రాష్ట్రవ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు చేస్తా" అని సీఎం తెలిపారు.

## టీమిండియా హెడ్ కోచ్ గా
# గౌతమ్ గంభీర్

మన సాక్షి గొంతుక డెస్క్::

టీమిండియా హెడ్ కోచ్ గా గౌతమ్ గంభీర్ పేరును అధికారికంగా ప్రకటించారు. బీసీసీఐ కార్యదర్శి జై షా ఈ విషయాన్ని ట్విటర్ వేదికగా వెల్లడించారు. గంభీర న్ను టీమిండియా హెడ్ కోచ్గా ఆహ్వానిస్తున్నట్లు షా ట్విటర్లో పేర్కొన్నారు. గంభీర్ టీమిండియా హెడ్ కోచ్గా రెండేళ్ల పాటు కొనసాగనున్నారు.ఇటీవల ముగిసిన టీ20 వరల్డ్కప్ తో టీమిండియా హెడ్ కోచ్గా రాహుల్ ద్రవిడ్ పదవీకాలం ముగిసిన విషయం తెలిసిందే. ద్రవిడ్ అనంతరం గంభీర్ టీమిండియా హెడ్ కోచ్గా ఎంపిక చేయబడ్డాడు. గంభీర్ త్వరలో శ్రీలంకతో జరుగబోయే పరిమిత ఓవర్ల సిరీస్ నుంచి బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది.ఇదిలా ఉంటే, ఐపీఎల్ 2024లో కేకేఆర్ను ఛాంపియన్గా నిలబెట్టిన నేపథ్యంలో గౌతమ్ గంభీర్ పేరు టీమిండియా హెడ్ కోచ్ పదవి రేసులో ప్రధానంగా వినిపించింది. సుదీర్ఘ నిరీక్షణ అనంతరం బీసీసీఐ ఇవాళ గంభీర్ పేరును అధికారికంగా ప్రకటించింది



## జగన్ ఓడిపోవడం
# ఆశ్చర్యం:: కేటీఆర్

మన సాక్షి గొంతుక డెస్క్:

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ఏపీ ఎన్నికల ఫలితాలపై స్పందించారు. ఆంధ్రప్రదేశ్లో వైసీపీ ఓటమి ఆశ్చర్యం కలిగించిందన్నారు. ఢిల్లీలో మీడియా చిట్ చాట్ సందర్భంగా జగన్ పైన ప్రశంసల వర్షం కురిపించారు. ఓవైపు తమ వైఫల్యంతోనే తెలంగాణలో ఓడిపోయామని ఒప్పుకున్న కేటీఆర్.. ఏపీలో మాత్రం ప్రజలకు మంచి పనిచేసినా జగన్ ఓడిపోయారన్నారు. జగన్ హీరో.. షర్మిల జీరో అంటూ వ్యాఖ్యానించారు. మరోవైపు మంగళగిరిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్ షర్మిలపై ప్రశంసలు కురిపిస్తూ.. 2029లో ముఖ్యమంత్రి అంటూ వ్యాఖ్యానించిన ఒకరోజు తర్వాత.. బీఆర్ఎస్ కీలక నేత, కేసీఆర్ కుమారుడు కేటీఆర్ షర్మిలను విమర్శిస్తూ జగన్ ను ప్రశంసించడంపై రాజకీయవర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది.వైసీపీ ఓటమి చెందినా.. 40 శాతం ఓట్లు రావడం సాధారణ విషయం కాదన్నారు. 40శాతం మంది ఏపీ ఓటర్లు జగన్తోనే ఉన్నారని చెప్పారు. షర్మిలకు నాయకత్వ లక్షణాలు లేవన్నారు. కేవలం జగన్ను ఓడించడానికి షర్మిలను పావులా వాడుకున్నారని తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూటమితో జతకట్టడం వలన ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిందన్నారు. ఎప్పుడూ ప్రజల ఉండే కేతిరెడ్డి ధర్మవరంలో ఓడిపోవడం ఏమిటోఅర్థంకావడంలేదన్నారుఏపీ ఫలితాలు మాత్రం తనను షాక్కు గురిచేశాయని చెప్పారు.



## బిఆర్ఎస్ పేరు మార్చాలా వద్దా
# అనేది కేసీఆర్ ఇష్టం'

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:

బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావుకీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేలను చేర్చుకుని నష్టపోయాం. చేర్చుకున్న 12మందిలో కేవలం ఇద్దరు మాత్రమే గెలిచారు. బిఆర్ఎస్ పేరు టిఆర్ఎస్ గా మార్చాలన్నది కేసీఆర్ ఇష్టం.అని వ్యాఖ్యానించారు. కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రజలతో తమకు గ్యాప్ వచ్చిందని తెలిపారు. తమవైఖరిలోకొంతమార్చుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.



## నిరుద్యోగులకు ఉద్యోగాలు
## ఇవ్వాలని మేము చూస్తుంటే

మన సాక్షి గొంతుక డెస్క్::

ఉద్యోగాలు ఇవ్వాలని తమ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే.. గ్రూప్స్, డీఎస్సీ పరీక్షల వాయిదాకు దొంగలు గూడు పుఠాణి చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆరోపించారు. కోచింగ్ సెంటర్ల మాఫియా పరీక్షలు వాయిదా వేయించాలని చూస్తోందని, వారి ధనదాహంతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రగతిపై ప్రజాప్రతినిధులు, అధికారులతో ఆయన మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం భూత్పూర్ రోడ్డులోని ఏఎస్ఎం కన్వెన్షన్ హాల్లో కాంగ్రెస్కు చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు.



# నేను అలగలేదు.

మంత్రి పొన్నం ప్రభాకర్

మన సాక్షి గొంతుక డెస్క్

బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవంలో జరిగిన తోపులాట ఘటన వెనుక కుట్ర కోణం ఉందని మంత్రి కొండా సురేఖ అంటున్నారు. ఈ ఘటనపై పోలీస్ శాఖ దర్యాప్తు చేస్తోందని అన్నారు. మంగళవారం సాయంత్రం బల్కంపేట ఘటనపై మంత్రుల సమీక్ష జరిగింది. అంతకు ముందు మీడియాతో ఆమె బల్కంపేట ఘటనపై స్పందించారు.



బల్కంపేటలో 'ప్రొటోకాల్' ఘటనపై పొన్నం మాట్లాడారు. ఈ ఘటన విషయంలో నేను అలగలేదు. మహిళలు వెళ్లే సమయంలో తోపులాట జరిగింది. తోపులాట నివారించేందుకు ఆగి.. కాసేపు అధికారులతో మాట్లాడాం. తోపులాట జరుగుతుంటే ఏం చేస్తున్నారని అధికారుల్ని ప్రశ్నించా? అంతే అని అన్నారాయన.


మూడు రోజులపాటు జరిగే ఎల్లమ్మ కల్యాణోత్సవాల్లో భాగంగా ఈ ఉదయం పట్టు వస్త్రాలు సమర్పించేందుకు సతీసమేతంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గుడికి వెళ్లారు. ఆ సమయంలో వాళ్ల వెంట నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి కూడా ఉన్నారు. అయితే ఒక్కసారిగా గుడిలో తోపులాట జరిగింది. ఈ ఘటనతో మంత్రి పొన్నం, మేయర్ అలిగి గుడి బయటే కూర్చున్నారు. తమ విషయంలో ప్రొటోకాల్ పాటించలేదని ఆయన అధికారులపై చిందులు తొక్కారని, ఎవరు నచ్చజెప్పినా వినలేదని కథనాలు వచ్చాయి.

## బిజెపి రాజకీయం ప్రారంభించింది

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.జగ్గారెడ్డి

మన సాక్షి గొంతుక డెస్క్:

తెలంగాణలో తెలుగుదేశం పార్టీని ముందుపెట్టి బీజేపీ రాజకీయం ప్రారంభించిందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.జగ్గారెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఆడిన విధంగానే ఇక్కడ బీజేపీతో కలిసి నాలుగు స్తంభాలాట ఆడాలనేది చంద్రబాబు వ్యూహమని, ఎవరు ఎన్ని ఎత్తులు వేసినా తెలంగాణలో కాంగ్రెస్ కార్యకర్తల శక్తిని నిర్వీర్యం చేయలేరని పేర్కొన్నారు.



# బీర్ల కు మంత్రి పదవి ఇవ్వాలి

ఓబిసి మండల అధ్యక్షుడు



జులై 10 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ (ఎం)మండల ఓబీసీ అధ్యక్షుడు బత్తిని ఉప్పలయ్య గౌడ్ మాట్లాడుతూబడుగు బలహీన వర్గాల సంక్షేమం,ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే,ఆపదలో ఉన్నవారికి అన్నగా తోడు నిలిచే బీసీ నాయకుడు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అయిలయ్య త్వరలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే మంత్రి మండలి విస్తరణలో విప్ బీర్ల ఐలయ్య కి సముచిత మంత్రి పదవి దక్కాలని దండు మల్కాపురంలో కొలువై ఉన్న భక్తుల కొంగు బంగారం అయిన ఆందోల్ మైసమ్మ తల్లికి ఒడిబియ్యం పోసి గతంలో మునుగోడు ఉప ఎన్నికల సందర్భంలో ఆ ప్రాంత ఇంచార్జి గా ఉన్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న ఎంఎల్ఏ టికెట్ రావాలి గెలవాలని,స్థానిక ఆందోల్ మైసమ్మ తల్లిని కోరుకోవడం ఆ తల్లి దీవెనలు నియోజక వర్గ ప్రజల ఆశీస్సులతో టికెట్ రావడం ఎమ్మెల్యే గా గెలుపొందడం జరిగింది,అదే నమ్మకంతో మళ్ళీ ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ప్రజా ప్రతినిధులు ప్రజలకు మరిన్ని సేవలు మంత్రిగా చేసేందుకు వారిని సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పెద్ద మనసు చేసుకొని మంత్రి పదవి ఇవ్వాలని కోరుకుంటూ ఆందోల్ మైసమ్మ తల్లికి కుటుంబ సభ్యులతో కలిసి ఒడి బియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నాము.

# కార్మిక హక్కులను కాలరాసే కేంద్ర ప్రభుత్వ చర్యలను ఎండగడదాం




ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు
ఏఐటీయూసీ జెండాను బాలరాజు ఆవిష్కరణ
కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కారించాలి
మన సాక్షి గొంతుక /జులై 09(రంగా రెడ్డి జిల్లా బ్యూరో

కార్మిక హక్కులను కాలరాసే కేంద్ర ప్రభుత్వ చర్యలను ఎండగట్టాలని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు పిలుపునిచ్చారు.మంగళవారం నాడు ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం శంషాబాద్ పట్టణంలోని సిగ్నేచర్ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఎస్ బాలరాజు తోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ పాల్గొన్నారు.అంతకుముందు ఏఐటీయూసీ జెండాను బాలరాజు ఆవిష్కరించారు అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఏమైనా కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను నీరుగార్చి కోడ్ లోకి తెచ్చి హక్కుల్ని లేకుండా చేసిందని ఆయన విమర్శించారు.కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు నిర్వహించాలని నాయకులకు ఆయన పిలుపునిచ్చారు.సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమట్ల జంగయ్య మాట్లాడుతూ జిల్లాలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల మీద ఏఐటియుసి ఆధ్వర్యంలో బలమైన కార్మిక పోరాటాలు నిర్వహించాలని ఆయన సూచించారు ఏఐటియుసి పోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ వైపు నుండి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ మాట్లాడుతూ జిల్లాలో లక్షలాది మంది కార్మిక వర్గం ఉన్నదని వారందరినీ సంఘటితం చేయాల్సిన బాధ్యత జిల్లా ఏఐటీయూసీ సంఘం పైన ఉందని ఆయన తెలిపారు.కార్మికుడికి ఏ సమస్య వచ్చినా ఏఐటియుసి సంఘం దగ్గరికి రావాలని అలాంటి బలమైన పోరాటాలు నిర్వహించినప్పుడే సంఘం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు

రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ జిల్లాలో గత పది సంవత్సరాలుగా ఏఐటియుసి అనేక పోరాటాలు నిర్వహించిందని భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు నిర్వహించడానికి అవకాశాలు ఉన్నాయని నాయకత్వం సమరసిల పోరాటాల వైపు నడవాలని ఆయన తెలిపారు.ఈ నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పానుగంటి పర్వతాలు వర్కింగ్ ప్రెసిడెంట్ కె రామస్వామి జిల్లా నాయకులు దత్తు నాయక్ వనంపల్లి జైపాల్ రెడ్డి టి నరసింహారెడ్డి వడ్ల సత్యనారాయణ కే చందు యాదవ్ హరి సింగ్ నాయక్ ఎస్ మల్లేష్ వెంకన్న రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ సమస్యలపై అదనపు కలెక్టర్ కి వినతి పత్రం అందజేత

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



పట్టణంలోని మున్సిపల్ సమస్యలపై బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.జనగామ మున్సిపల్ పరిధిలో సరియైన స్టాఫ్ లేక మున్సిపాలిటీలో ప్రజలకు పారిశుధ్యం లో ఇబ్బంది అవుతుందని,మున్సిపాలిటీలో డి.ఇ వారానికి ఒకరోజు,మున్సిపల్ ఇంజనీర్ వారానికి 3 రోజులు మాత్రమే పనిచేస్తున్నారని దీని వల్ల అభివృద్ధి పనులు జరగడంలేదన్నారు.అదే విధంగా బిల్డింగ్ ఇన్స్పెక్టర్ టిపీఎస్,టిపిసి ఉండవలసిన పోస్టులకు ఒక టీపీఎస్ మాత్రమే వారానికి 3 రోజులు రావడం వల్ల బిల్డింగ్ పర్మిషన్లు సరైన టైంలో ఇవ్వకపోవడం వల్ల ప్రజలకు సౌకర్యం కలుగుతుందని,మరి అదేవిధంగా ఇద్దరు ఉండవలసిన ఆర్.ఐ ఒక్కడే ఉండడం వల్ల మోటేషన్స్ మరియు బిల్డింగ్ అసెస్మెంట్ జరగడంలేదని దీనివల్ల మున్సిపల్ ఆదాయం కోల్పోతున్నామని మరియు సానిటరీ లేబర్ సరిగా లేకపోవడం వల్ల శానిటేషన్ పూర్తిస్థాయిలో జరగడంలేదని దీనివల్ల ప్రజలకు చాలా అసౌకర్యం కలుగుతుందని ప్రజలకు కుక్కల,కోతుల బాగా అధికంగా ఉందని వెంటనే అరికట్టాలని గుంతలమైన రోడ్లను వెంటనే పూడ్చాలని చెప్పి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ కి వినతిపత్రం సమర్పించారు.

# ఉపాధి హామీ పనులు పరిశీలన



జులై 10 మన సాక్షి గొంతుక ఆత్మకూరు(ఎం)మండల పరిధిలో తిమ్మాపురం విలేజ్ లో ఎంపీడీవో నిరంజన్ వలి మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు పరిశీలిస్తూ తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల గురించి పలు సూచనలను ఇస్తూ ఉపాధి హామీ కూలీలకు మంచినీళ్ల ఏర్పాటు చేస్తూ అత్యవసర సమయంలో హెల్త్ కిట్టు ను కూడా అందుబాటులో ఉంచుకొని తగు జాగ్రత్తలు వహించాలని,ఉపాధి హామీ కూలీలకు అవసరమైతే ఓఆర్ఎస్ లు కూడా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు,ఈకార్యక్రమంలో
ఎంపీ ఓ పద్మావతి ఫీల్డ్ ఆఫీసర్ నోముల రవీందర్ రెడ్డి
పిఎస్ఎఫ్ఏ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సై కి సన్మానం



జులై 10 మన సాక్షి గొంతుక

ఆత్మకూరు(ఎం)మండలానికి ఇటీవల బదిలీపై వచ్చిన నూతన ఎస్సై కిష్టయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సైదులు,బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి,పారుపల్లి పాల సంఘం చైర్మన్ తవిటి మల్లారెడ్డి,బండ నరసయ్య, గుండా వీరయ్య,బొంగు ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు,

# ఎంపీ డాక్టర్ కడియం కావ్యను కలిసిన ఆశా వర్కర్లు


మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ/హన్మకొండ:



ఆశా వర్కర్స్ యనియన్ ఐఎన్.టి.యూసి అనుబంధ సంఘం జనగామ జిల్లాలో నూతన జిల్లా కమిటీ ఏర్పాటైన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు మైముద ఆధ్వర్యంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.జనగామ జిల్లాలో ఆశా వర్కర్ల అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైన దార్నా శ్రీదేవి,జిల్లా ముఖ్య సలహాదారు లు వంగ నిర్మల,కార్యదర్శి రాజమణి,కోశాధికారి శోభ, ఉపాధ్యక్షురాలు ప్రేమలతఎలీషా,అనిత ను ఎంపీ అభినందింస్తు,ఆశా వర్కర్ల సమస్యల గురించి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కడియం కావ్య ఆశా వర్కర్ల సేవలను కొనియాడారు.కరోనా కష్టకాలంలో ప్రజలకు సేవలందించి వైద్య రంగంలో వరల్డ్ స్థాయిలో తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని దక్కించుకున్నారు అని ఆశా లకు ఎల్లవేళల అండగా ఉంటా అన్న సందర్భంగా ఆశా వర్కర్ల రాష్ట్ర అధ్యక్షురాలు హర్షం వ్యక్తం చేస్తూ,కడియం కావ్య కు కృతజ్ఞతలు తెలిపారు.

# మన రక్తం రక్తదానం మరొకరి ప్రాణదానం

రజిని హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్,రక్త బంధ ఆర్గనైజేషన్ కన్నా వెంకటేష్
మన సాక్షి గొంతుక ప్రతినిధి/ఏపీ/అనంతపురం/పులివెందుల:



కాలు ఆపరేషన్ కొరకు హాస్పిటల్ అడ్మిట్ అయిన వారికి అత్యవసరంగా %శీంజవ% బ్లడ్ కావాలని వైద్యులు తెలుపగా సోషల్ మీడియా ద్వారా రజిని హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ మరియు రక్త బంధం ఆర్గనైజేషన్ సభ్యులు ఓబులేసు కి తెలుపగా వెంటనే స్వచ్ఛందంగా రక్తం ఇవ్వడానికి పులివెందుల గవర్నమెంట్ బ్లడ్ బ్యాంక్ కి వచ్చి తన %ూ ఒజవ% రక్తాన్ని 8 వ సారి రక్తదానం చేయడం జరిగింది.ఈ ఒక్క కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ సిబ్బంది మరియు రక్త బంధం ఆర్గనైజేషన్ సభ్యులు మరియు రోసమ్మ కుటుంబ సభ్యులు పలుగురు ఓబులేసు నీ అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఓబులేసు మాట్లాడుతూ ఈ రోజున ఒక నిండు ప్రాణాన్ని కాపాడడం జరిగింది.ఇప్పటివరకు 8 సార్లు రక్తదానం చేయడం జరిగింది.భవిష్యత్తులో ప్రతి మూడు నెలలకు ఒకసారి కచ్చితంగా రక్తదానం చేస్తామని తెలపడం జరిగింది.

# మాదక ద్రవ్యాలను నిర్మూలించాలి



జూలై 10 మన సాక్షి గొంతుక

ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో రాగిరి-మోత్కూరు ప్రధాన రహదారిపై స్థానిక ఎస్సై కృష్ణయ్య మాట్లాడుతూ యువతకు అవగాహన కల్పిస్తూ గంజాయి లాంటి మత్తు పదార్థాలను వాడితే జీవితాలు నాశనం చేసుకోవాల్సి వస్తుంది అని అన్నారు, మాదకద్రవ్యాలు వాడిన లేకపోతే విక్రయించిన కఠిన చర్యలు తప్పవని అలాంటి వారిని ఉపేక్షించేది లేదని ఒకవేళ మీకు ఎవరి పైన అనుమానం వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి,అలాగే ప్రతి వాహనదారుడు ఆటో డ్రైవర్లు వెహికల్ పర్మిట్ ఇన్సూరెన్స్ లైసెన్స్ తమ వద్దనే ఉంచుకొని పోలీసులు అడిగినప్పుడు పత్రాలు చూయించి సహకరించాలని కోరారు,ఎవరు కూడా సైబర్ నేరాలకు గురికాకుండా పలు జాగ్రత్తలు వహించాలి,మీకు ఎవరిపైన అనుమానం ఉన్న అపరిచిత వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందివ్వాలి,ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సైదులు,కానిస్టేబుల్స్ వేణు, నరేందర్,హుస్సేన్,ఆంజనేయులు మిగతా సిబ్బంది పాల్గొన్నారు,

# చెన్నూర్ లో కెవిపిస్ రాష్ట్రస్థాయి సామాజిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి కరపత్రం విడుదల



మన సాక్షి గొంతుక, జూలై 09. (చెన్నూర్)

చెన్నూర్ మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో కెవిపిఎస్ రాష్ట్ర స్థాయి సామాజిక శిక్షణ తరగతుల కరపత్రం విడుదల చేయడం జరిగింది.సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్ మాట్లాడుతూ 1998 అక్టోబర్ 02 ఆత్మగౌరవం.సమానత్వం.కుల నిర్మూలన.అనే లక్ష్యాల సాధన కోసం ఒక చరిత్రకా అవసరం ఏర్పడింది.26 ఏళ్ల సామాజిక ఉద్యమ ప్రస్థానం అనేక సమరసిర పోరాటం నిర్వహించింది.2024 నుండి 2013 వరకు సుదీర్ఘంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్ట సాధన కోసం రాష్ట్రంలో 102 సామాజిక సంఘాలను ఐక్యం చేసే విశాల ఐక్య ఉద్యమం నిర్వహించి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సాధించింది.కుల వివక్ష అంటరానితనంపై వేలాదిమంది కార్యకర్తలు వందలాది గ్రామాల్లో సర్వేలు నిర్వహించి సుమారు 128 రకాల కుల వివక్ష రూపాలపై గుర్తించి వీటిని రూపుమాపడానికి ప్రత్యేక కమిషన్ వేయాలని కెవిపిఎస్ సుదీర్ఘ ఉద్యమం నిర్వహించి ఎస్సీ ఎస్టీ కమిషన్ పోరాట సాధించింది.సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు విద్యా వసతులు మెరుగుపరిచాలని మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ప్రతి ఏడాది సంక్షేమ హాస్టల్ యాత్రలు నిర్వహించింది.దళితులకు ఉచిత కరెంటు ఇవ్వాలని ప్రత్యేక ఉద్యమం నిర్వహించి 101 యూనిట్ల ఉచిత కరెంటు ఇవ్వాలని 342 జీవోను కెవిపిఎస్ పోరాట సాధించింది.ఇప్పుడు ఆ జీవను సవరించి 300 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇవ్వాలని పోరాడుతున్నది.కులాంతర వివాహ ప్రత్యేక రక్షణ చట్టం కోరుతూ దశల వారి పోరాటం నిర్వహించింది.రాష్ట్రంలో సుమారు 100 కుల దుహంకార హత్యలు జరిగాయి.బాధితులు తరఫున కెవిపిఎస్ రజిలేని పోరాటాలు నిర్వహిస్తే అంతకుల తరఫున పాలకవర్గాలు నిలబడ్డాయి.కులాంతర వహితులకు ప్రభుత్వం లక్ష రూపాయల నుండి రెండు లక్షల 50 వేలు వరకు పెంచితే ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 12 ను కేవిపీస్ పోరాడి సాధించింది.భవిష్యత్తులో మరిన్ని సామాజిక ఉద్యమాలు నిర్వహించడానికి రాష్ట్రస్థాయి క్లాసులు ఉపయకరంగా ఉంటాయని జిల్లాలోని ప్రజలు అందరు కూడా సహకరించి జయప్రదం చేయాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో చెన్నూర్ మండల కన్వీనర్ జుమిడి కుమార్,కామెర మధుకర్,దుర్గం బొందయ్య.తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ మేరీస్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

బీజేవైఎం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊల్లెంగుల రాజు
మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:




పట్టణంలోని స్థానిక హైదరాబాద్ రోడ్ నందు గల సెయింట్ మేరీస్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని బీజేవైఎం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊల్లెంగుల రాజు డిమాండ్ చేస్తూ సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని జనగామ జిల్లా విద్యాశాఖధికారి రాము కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్బంగా ఊల్లెంగుల రాజు మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన సాయంత్రం 9వ తరగతి చదువుతున్న విద్యార్థి యొక్క తల్లితండ్రులు వచ్చి విద్యార్థి పుట్టినరోజు సందర్బంగా సెయింట్ మేరీస్ హాస్టల్ వార్డెన్ అనుమతితో బయటకు తీసుకెళ్లి మరల హాస్టల్ లోనికి పంపించే క్రమంలో విద్యార్థి పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ విద్యార్థి యొక్క తల్లి తండ్రుల ముందే మెడలు పట్టుకొని లోపలికి నెట్టివేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్బంగా మా అబ్బాయిని ఎందుకు తోస్తున్నారని పేరెంట్స్ అడగటంతో వారి పట్ల అసభ్యంగా మాట్లాడుతూ గేట్ బయటకు నెట్టివేసే క్రమంలో విద్యార్థి తండ్రి యొక్క కుడి చేతి బొటన వేలు గేటులో ఉండటంతో చేతి వేళ్ళకు గాయం అయినదని అంతేకాకుండా మీరు ఇక్కడ నుండి వెళ్లకపోతే మీ అబ్బాయికీ టీసీ ఇస్తాం అని అక్కడే ఉన్న ప్రిన్సిపాల్ వీడియో తీస్తూ హేళన చేయడం జరిగింది అన్నారు.అదేవిధంగా సెయింట్ మేరీస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతు హాస్టల్ లో ఉంటున్న పెద్దకందుకూరు గ్రామానికి చెందిన సాయి గణేష్ ను రూంలో నిర్బంధించి మీయొక్క అబ్బాయి ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లడంటూ ఆ అబ్బాయి యొక్క పెద్దనాన్నకు చెప్పి భయభ్రాంతులకు గురి చేయడం జరిగిందని కావున తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీజేవైఎం నాయకులు జిల్లా విద్యాశాఖాధికారిని కోరడం జరిగింది.ఈయొక్క కార్యక్రమంలో బీజేవైఎం అధికార ప్రతినిధి చింతకింది సంతోష్,తాండ్ర అభినయ్,పగిడిపల్లి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

శ్రీ లక్ష్మి క్లాత్ స్టార్ ఆలేరు కు చే చెందిన బేతి లక్ష్మణ్ మానవత దృక్పథంతో జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన జనగామ అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు సల్ల మహేష్,మద్దెల కార్తిక్,బింగి నర్సింహులు,అఫ్రోజ్ ని జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారు వంగ బీమ్ రాజ్ అభినందించారు. అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు బేతీ లక్ష్మణ్ ను అభినందించారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన

కంచనపల్లి పంచాయతీ సెక్రెటరీ పగిడి శివాజీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని కంచనపల్లి గ్రామ పంచాయతీ సెక్రెటరీ పగిడి శివాజీ 20 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వివరాలు పరిశీలిస్తే కంచన పల్లి గ్రామంలో పనులకు సంబంధించిన బిల్లుల విషయంలో కంచనపల్లి తాజా మాజీ సర్పంచ్ భర్త గవ్వాని నాగేశ్వరరావులు కార్యదర్శి ని సంప్రదించగా 20వేలు రూపాయలు లంచం డిమాండ్ చేయడంతొ బాధితుడు ఏసీబీ ని ఆశ్రయించగా,ఏసీబీ రైడ్ చేసి లంచం తీసుకుంటూ ఉండగా పట్టుకోవడం జరిగింది. పట్టుబడ్డ శివాజీ ని ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు.

## గౌరవెల్లి కాలువ పనులు వెంటనే పూర్తి చేసి రైతుల పంటలకుసాగు నీరు అందించాలి



సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు

కృష్ణాజిగూడెంలో గౌరవెల్లి ప్రాజెక్టు కాల్వను సందర్శించిన సిపిఎం బృందం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/చిల్పూరు:

మండలంలో 20 సంవత్సరాల క్రితం ప్రారంభించిన గౌరవెల్లి ప్రాజెక్టు పనులను సత్వరమే పూర్తి చేసి రైతుల పంట పొలాలకు నీళ్లు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కృష్ణాజిగూడెంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గౌరవెల్లి ప్రాజెక్టు కాలువను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 20 ఏళ్ల క్రితం నాటి కాంగ్రెస్ ప్రభుత్వం హాయం లో గౌరవెల్లి ప్రాజెక్టు వరద కాలువ ద్వారా మండలంలోని సుమారు 10 గ్రామాలకు సాగునీరు అందించడానికి రైతుల వద్ద భూసేకరణ చేసినారు. కోట్లాది రూపాయలు వెచ్చించి కాల్వ పనులు చేశారు అని అన్నారు. ఈ పనులు కూడా అక్కడక్కడ అసంపూర్తిగా వదిలేశారు. 20 ఏళ్ల క్రితం తీసిన కాలువలు ముళ్ళ చెట్లు పెరిగి కాలువ కూడుకపోతుంది అన్నారు. వ్యవసాయ భూముల వద్దకు వెళ్లే దారులలో కాలువపై కల్వర్టు బ్రిడ్జి ల నిర్మాణం చేపట్టకుండా వదిలేయడంతో కాలువ దాటాలంటే రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.రైతు సంక్షేమము కోసమే పని చేస్తున్నామని చెప్పుకుంటున్నా ప్రభుత్వాలు 20 ఏళు ళ్ళ గడిచిన సాగునీరు ఎందుకు అందించలేదని ప్రశ్నించారు. కాంట్రాక్టర్ల జేబులు నింపడానికి కాలువలు తవ్వి వదిలేశారని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది కాబట్టి అసంపూర్తిగా ఉన్న గౌరవెల్లి ప్రాజెక్టు పనులను సత్వరమే పూర్తి చేసి రైతుల పంట పొలాలకు సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో రైతులను సమీకరించి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సాదం రమేష్,సాదం పరమేష్,పోలు సంపత్,గద్ద కుమార్,సాదం రాజు,నారబోయిన బిక్షపతి,సాదం రామరాజు,ముడిక సాయిలు తదితరులు పాల్గొన్నారు,